www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శుక్రవారం
ఆగస్టు-07-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 208
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5



## రూ. 5.49 కోట్లతో సిద్ధిపేట జనరల్ ఆస్పత్రి అభివృద్ధి

5

- అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం
- వైద్యుల నిర్లక్ష్యంపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం



# ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత రాజిరెడ్డే!

## రెండేళ్లలోనే మారిన నర్సాపూర్ రాజకీయ చిత్రం

ప్రజల్లోనే నిత్యం నిలుస్తున్న ఏకైక నియోజకవర్గ ఇన్చార్జ్






- ప్రతి గడపకూ విస్తరించిన ఆయన సేవలు
- పార్టీలకతీతంగా కార్యకర్తలతో పక్కా కమ్యూనికేషన్
- ఇతర పార్టీల సర్పంచులు అడిగిన వెంటనే నిధులు మంజూరు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసిన ధీరుడు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద పట్టున్న నేత
- నర్సాపూర్ నియోజకవర్గ పూర్తి బాధ్యతలు రాజిరెడ్డి చేతుల్లోనే
- అనూహ్య పోటీ నుంచి తిరుగులేని గుర్తింపు వరకు

3

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆవుల రాజిరెడ్డి పేరు, ఆయన ముఖ పరిచయం ఎన్నికల సమయానికి నియోజకవర్గంలో చాలామందికి సరిగ్గా తెలియదు. అయినా సరే, ఎన్నికల రేసులో హోరాహోరీగా పోరాడి కేవలం 8వేల ఓట్ల స్వల్ప మెజార్టీతో మాత్రమే ఓటమి పాలై అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. అయితే, ఆ ఎన్నికల తర్వాత గడిచిన రెండేళ్ల కాలంలో నర్సాపూర్ రాజకీయం పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం నియోజకవర్గంలో రాజిరెడ్డి పేరు తెలియని ఊరు లేదు, ఆయనను గుర్తుపట్టని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల మధ్యే ఉంటూ పర్యటిస్తున్న ఏకైక నియోజకవర్గ ఇన్చార్జ్‌గా ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)



- ఏం భయంలేదంటూ భరోసా కల్పించిన జగ్గారెడ్డి
- తన కారులో తల్లీబిడ్డను ఎక్కించుకుని ఎంసీహెచ్‌లోని పసిపిల్లల వార్డుకు తీసుకెళ్లిన నేత
- వెంటనే వైద్యం అందేలా డాక్టర్లతో మాట్లాడిన వైనం
- వ్యాక్సిన్ వల్ల ఫిట్స్ వచ్చినట్లు గుర్తించి.. బాధితులకు ఊరట

### ఆరోగ్యం బాగోలేని చంటిపాపను ఎత్తుకొని అర్ధరాత్రి ఆస్పత్రికొచ్చిన తల్లి

సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో రాత్రి ఒంటి గంటకు తీవ్ర వేదనతో ఉన్న ప్రవళికను పలకరింపు

# జగ్గన్న మానవత్వం !

అప్పటివరకు బాగానే ఉన్న నాలుగు నెలల పసికందు ఒక్కసారిగా ఉలుకూ పలుకూ లేకుండా పోవడంతో దిక్కుతోచని స్థితిలో అర్ధరాత్రి ఆస్పత్రికి వెళ్లిన ఓ తల్లికి జగ్గారెడ్డి అండగా నిలిచారు. అత్తామామ ఆరోగ్యం బాగాలేక మంచానికే పరిమితం కాగా, డ్రైవరుగా పనిచేస్తున్న భర్తకు ఫోన్ చేస్తే స్పందన లేకపోవడంతో ప్రవళిక అనే మహిళ రాపిడోలో ఆటో బుక్ చేసుకుని అర్ధరాత్రి ఒంటి గంట వేళ సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుంది. ఏ వార్డుకు వెళ్లాలో తెలియక, చంటిబిడ్డతో ఆస్పత్రి ప్రాంగణంలోని మహిళల వార్డు వద్ద దిగాలుగా నిలబడింది. అదే సమయంలో ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీకి వచ్చిన జగ్గారెడ్డి మహిళా వార్డును పరిశీలిస్తూ పసికందును ఎత్తుకుని తీవ్ర వేదనతో ఉన్న ప్రవళికను చూసి చలించిపోయారు. ఏమైందమ్మా అంటూ ఆమెను ఆప్యాయంగా పలకరించారు. తన బిడ్డ చాలా సేపటి నుంచి ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయిందని, అందుకే తానొక్కదాన్నే రాత్రి పూట ఆస్పత్రికి వచ్చానని ఆమె తన గోడును వెళ్లగక్కింది. -సంగారెడ్డి, (సిరి న్యూస్)



4

## బృందావన్ కాలనీలో ప్రజల నరకయాతన

- 15 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని జీవిస్తున్నా మౌలిక వసతులు కరవు
- ఎల్ఆర్ఎస్, హెచ్ఎండీఏ అనుమతులతో ఇళ్లు నిర్మాణం
- క్రమం తప్పకుండా హౌస్ ట్యాక్స్‌లు చెల్లిస్తున్నప్పటికీ కాలనీవాసులు
- వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో అల్లాడిపోతున్న ప్రజలు
- రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కల్పించాలని కలెక్టర్‌కు వినతి

2